# బాసిణి



**జనార్ధన్** తన మేనేజరు కేసి చూసి తలదించుకున్నాడు. 'తిట్టడం మొదలెట్టి అరగంటైనా యీవిడకు అలుపు రావటం లేదు. వినడానికి తనకు వస్తోంది కానీ..' అనుకున్నాడు. అసలే బ్రహ్మచారిణి, పురుషద్వేషిణి. తనపై మోపిన నేరం - ఈవ్ టీజింగ్! ఇక రెచ్చిపోక యింకేం చేస్తుంది? ఆవిడ మేనేజరు, సర్వాధికారిణి. ఉద్యోగాలు నిలపగలను, పీకగలనన్న పొగరు వేరే! తను చూస్తే టెంపరరీ క్లర్క్! ఆ అలుసు చూసుకునే కమల ఫిర్యాదు చేయడం, దానికి యీవిడ లోకంలో యావత్తు ఆడాళ్ల మానమర్యాదలు కాపాడడానికి కంకణం కట్టుకున్న దళపతిలా తనను దండించడం. ఖర్మ!

"నువ్వు ఆఫీసులో చేరిన దగ్గర్నుంచి చూస్తున్నాను. ఆడాళ్లమీద కామెంట్స్ చేయడం, దొంగచూపులు చూడడం, వెకిలివేషాలు వేయం - పోన్లే, కుర్రతనం, పని బాగానే చేస్తున్నావు కదాని ఊరుకున్నాను. ఇక యిప్పుడు శ్రుతి మించింది. సాటి కొలీగ్‌ని కావాలని గుద్దేస్తావా? హౌ డేర్ యూ డూ దట్?" అవిడ కోపంతో గొంతు మరింత పెంచింది.

సత్యభామ అని తలిదండ్రులు పేరెందుకు పెట్టారో కాని, ఈవిడ కోపంలో కూడా అందంగా

వుంది అనకున్నాడు జనార్దన్. వయస్సు ముప్పై దాటినా అలా అనిపించదు. మంచి పర్సనాలిటీ. ఆ బింకం, పొంకం, ఆ సొగసు - అన్నీ బాగుంటాయి. కానీ స్వభావం చూస్తే రాక్షసి. మగాళ్లను చూస్తే మండిపడుతుంది. భగ్నప్రేమికురాలు కాదుట. అసలు మగాణ్నే దగ్గరకు రానివ్వలేదట. వాళ్ల నాన్న తాగుబోతో, తిరుగుబోతో అయివుంటాడు. అందువల్ల అందరు మగాళ్లూ యింతే అనుకుంటూంది కాబోలు.

ఆడా, మగా సరదాగా మాట్లాడుకుంటున్నా ఒప్పుకోదు. అందుకే లంకిణి, శంకిణి లిస్టులో బాస్-యిణి కూడా చేర్చి ఈవిడకు నిక్‌నేమ్ పెట్టాడు. స్టాఫ్ అంతటికీ ఆ పేరు నచ్చి అదే చెలామణీలోకి వచ్చేసింది. కమల కూడా ఈ రోజంటే వచ్చి ఫిర్యాదు చేసింది కానీ, నిన్నటిదాకా ఆమెకూడా యీవిణ్ని 'బాసిణి' అంటూ యీసడించలేదా?

కమల నిన్నటిదాకా తనతో కూచుని కబుర్లు చెప్పినదే. నోటి దురద కొద్దీ తను అన్నమాట వల్ల ఆమెకంత కోపం వచ్చింది. ఎప్పుడూ పేడెడ్‌వి వేసుకొచ్చేదన్న విషయం తనకేం తెలుసు? మిర్రిమిర్రి చూసేవాడు. ఆమెకూడా సంతోషించేది. నిన్న మామూలువి వేసుకొచ్చింది. తను డిజప్పాయింట్ అయ్యాడు. అయినవాడు ఊరుకోక పక్కసీటు రవితో కమలను సూచిస్తూ 'ఆల్ మై హోప్స్ ఆర్ ఫ్లాటెన్‌డ్ యార్' అన్నాడు.

కమల గ్రహించుకుంది. అసలే తన మొహం మీద నిరాశ కొట్టవచ్చినట్టు కనబడుతోంది. దానికితోడు తన కామెంట్స్ ఒకటి. వెళ్లి వేరేలా కంప్లయింట్ చేసింది. ఇక ఈవిడకు సందు దొరికింది తన ఉద్యోగం పీకేయడానికి.

"నువ్వు రికార్డ్సు రూం దగ్గర కాపేసి కమల వస్తూంటే కావాలని వెళ్లి గుద్దేసేవని ఆమె అంటోంది. ఉద్యోగంలో కన్‌ఫమ్ కాకుండానే నువ్విలా బిహేవ్ చేస్తూంటే నీ ఉద్యోగం నిలుస్తుందనే అనుకుంటున్నావా?"

ఈ విషయం గురించి ఇప్పటికి ఇరవైసార్లు జనార్దన్ సంజాయిషీ యిచ్చుకున్నాడు, తనే పాపం ఎరగనని. ఇప్పుడింక అసలు కారణం చెప్పేస్తే మంచిదనిపించింది. ఉద్యోగం పోవడం ఖాయమని అతనికీ అనిపిస్తోంది.

"మేడమ్, నిజం చెప్పేస్తున్నాను. కమలగారు అబద్ధం చెబుతున్నారు. అసలు సంగతేమిటంటే నేను నోటిదురదర కొద్దీ నిన్న ఆవిణ్ని ఉద్దేశించి 'మై హోప్స్ ఆర్ ఫ్లాటెన్‌డ్' అని వ్యాఖ్యానించడంతో అఫెండయ్యి ఆవిడ యీ రకంగా తప్పుడు ఫిర్యాదు చేస్తోంది.."

సత్యభామ ఒక్కసారి అర్థం కానట్టు మొహం చిట్లించి కమల డ్రెస్సు సంగతి గుర్తుకు తెచ్చుకుంది. ఆమెకూ స్ఫురించింది దానిలో అర్థం - తను కూడా మార్పు గమనించింది కాబట్టి! ఆ కామెంట్‌లో చమత్కారానికి ఆమె పెదాలపై చిరునవ్వు మొలిచింది. కుర్రాడు అందగాడే కాక మంచి చమత్కారే అనుకుంది. జనార్దన్ అదేమీ గుర్తించకుండా తన ధోరణిలో తను చెప్పుకుపోతున్నాడు -

"మీరు అది నమ్మేసి నా ఉద్యోగం ఊడబీకడానికి సిద్ధపడుతున్నారు. మనస్సులో ఆల్‌రెడీ నిశ్చయించేసుకున్నారు. మీరు చేసేది కరక్టని మిమ్మల్ని మీరు నమ్మించుకోడానికే నాతో యింతసేపు మాట్లాడుతున్నారు.." అని ఆవేశంగా చెప్పేసి ఆమె మొహం కేసి చూశాడు.

సత్యభామ మొహం మీద విజయగర్వం కనబడింది. "ఏ పాపమూ ఎరగనని యిప్పటివరకూ బుకాయిస్తున్నవాడివి, యింతదాకా ఒప్పుకున్నావుగా! కాస్సేపాగితే యింకా ఒప్పుకుంటావు. ఇప్పటిదాకా నేను ప్రస్తావించలేదు. కానీ ఢీ కొట్టడమే కాక ఛాతీమీద చేతులేసి ఒత్తేశావని చెప్తోందామె."

ఈ కొత్త ఆరోపణతో జనార్దన్ మండిపోయాడు. "అదేనండీ మీతో వచ్చిన యిబ్బంది! నిజం ఒప్పుకున్నా మీరు నమ్మరు. ఏంటండీ ఒత్తడం? అక్కడేముందని..? మీలావుంటే తెగించినా లాభం వుందికానీ.." అన్నాడు విసురుగా.

సత్యభామ చటుక్కున తన భారీవక్షం కేసి చూసుకుని పైట సర్దుకుంది. ఒక్కక్షణం గర్వంగా

అనిపించినా, తమాయించుకుని కోపం తెచ్చుకుని, "ఉంటే.. ఉంటే మాత్రం అలా... చేస్తావా? ఆఫీసన్నాక డెకొరమ్.. మర్యాదా, పద్ధతీ వుండనక్కరలేదా?"

"ఉన్న విషయం చెబితే మీరలా అర్థం తీస్తే ఎలా? నేను మిస్‌బిహేవ్ చేసేందుకు తగినంత కారణం లేదని వాదిస్తూంటే.."

"...కారణం వుంటే చేస్తావనేగా అర్థం? నాకిలా వుంది కాబట్టి నాతోటీ అలాగ ప్రవర్తిస్తావా?" అందామె కోపం తారస్థాయినంటగా.

బతిమాలినా లాభం లేదని అర్థం కాగానే జనార్దన్‌లో పొగరుబోతుతనం తన్నుకొచ్చింది - "ప్రవర్తించాలని వున్నా మీ కింది ఉద్యోగిని కాబట్టి అలా చెయ్యలేను. ఈ ఉద్యోగంలో లేకుండా బయటవ్యక్తిగా వుండివుంటే మీరు కనబడితే నలిపి పారేయడం ఖాయం! అంత పిచ్చెక్కించేస్తున్నారు!"

ఆమెకు ఒళ్లు తెలియని కోపం వచ్చింది. "నీ ఉద్యోగం తీసేశాను ఫో! నీకూ ఈ కంపెనీకీ సంబంధం లేదు ఫో" అని అరిచింది.

అతను ఒక్కసారి నివ్వెరపోయాడు.

అంతలోనే పుంజుకున్నాడు. "అయితే యిక ఆఫీసు డెకొరమ్ ప్రసక్తే లేదు. పోయిన ఉద్యోగం ఎలాగూ పోయింది. నేను అన్నంతపనీ చేసి తీరతాను!" అంటూ ఒక్క అంగలో ఆమెను చేరాడు. గుండెలకు హత్తుకుంటూనే చెయ్యి పైకి పోనిచ్చాడు. ఎన్నాళ్లనుంచో కన్న కలల్ని పండించుకున్నాడు.

ఎదురుచూడని ఈ దాడికి ఆమె.. ఆమె శరీరం.. రెండు నిమిషాల్లోనే లొంగిపోయి, ఆక్రమణదారునితో సహకరించింది. అయిదు నిమిషాల తర్వాత ఆమె వివేకం మేలుకుంది.

"ఇవన్నీ యిక్కడ కాదు, సాయంత్రం యింటికిరా!" అంది.

మర్నాడు ఆమె జనార్దన్ని ఉద్యోగంలో పునర్నియామకం చేసిందని ఊహిస్తే పొరపాటు.

కాబోయే భర్త తనకు జూనియర్‌గా వుండడం ఏ స్త్రీ హర్షిస్తుంది కనుక!

(ఆంధ్రప్రభ వీక్లీ మే 1998)